


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

EVENING EDITION

www.suryaa.com పేజీలు: 02 4PM





బంగారం ధర 10 GRMS 24 CARAT ₹62,950

వెండి ధర 1KG 77,500

సెన్సెక్స్ 70,730

నిఫ్టీ 21,386

చికెన్ ధర 1KG ₹320

గుడ్ల ధరలు డజన్ ₹68

## త్వరలో నటుడు విజయ్ కొత్తపార్టీ?



ప్రముఖ నటుడు విజయ్ త్వరలో కొత్త పార్టీ ప్రారంభించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. తమిళ చిత్రసీమలో నటనతో ప్రజలు, అభిమాన సంఘాలను ఆకట్టుకుంటూ అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో 10, 12 తరగతుల్లో మొదటి మూడుస్థానాల్లో నిలిచిన విద్యార్థులకు గతేడాది జూన్‌లో నీలాంగరైలో ప్రశంసాపత్రాలు, ప్రోత్సాహక బహుమతులు అందించారు. విజయ్ పీపుల్స్ మూవ్‌మెంట్ తరఫున గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థుల కోసం రాత్రి పాఠశాలలు ప్రారంభించారు. గ్రంథాలయాలను ప్రారంభించారు. గతేడాది చెన్నైను మిగ్‌జాం తుపాను ముంచెత్తడంతో బాధిత ప్రజలకు సంక్షేమ సాయాలు అందించారు. ఈ నేపథ్యంలో గురువారం చెన్నై సమీప పనయూర్‌లోని తన కార్యాలయంలో విజయ్ మక్కల్ ఇయక్కం నిర్వాహకులతో సంప్రదింపులు సమావేశం నిర్వహించారు. చెన్నై, కోవై, తిరుచ్చి, మధురై సహా అన్ని జిల్లాల నుంచి 150 మంది నిర్వాహకులు పాల్గొన్నారు. రాజకీయ పార్టీ ప్రారంభించాలని సమావేశంలో పలువురు డిమాండు చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రాజకీయాలపై విజయ్ చర్చించినట్లు సమాచారం. మరో నెలరోజుల్లో కొత్తపార్టీ విషయమై ప్రకటించనున్నట్లు ప్రచారం జరుగుతోంది. పార్టీ పేరు ఖరారు చేసి నమోదు చేసిన తర్వాత లోక్‌సభ ఎన్నికల్లో ఎవరికైనా మద్దతివ్వాలా లేక ఒంటరిగా పోటీ చేయాలా అనే అంశలపై మరోసారి నిర్వాహకులతో సంప్రదింపులు జరపనున్నట్లు చెబుతున్నారు.



సూర్య ప్రధాన కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు





ఢిల్లీలో ఘనంగా గణతంత్ర వేడుకలు..

## జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్రపతి

భారత రిపబ్లిక్ డే వేడుకలు శుక్రవారం దేశమంతా ఘనంగా జరుగుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో గణతంత్ర ఉత్సవం అంబరాన్నంటింది. కర్తవ్యపథ్‌లో దేశ ప్రథమ మహిళ ద్రౌపదీ ముర్ము జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ వేడుకలో ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయేల్ మెక్రాన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్, ప్రధాని నరేంద్రమోదీ, కేంద్రమంత్రులు తదితరులు హాజరయ్యారు. ఈ ఉదయం జాతీయ వార్ మెమోరియల్‌ను ప్రధాని మోదీ సందర్శించడంతో ఈ వేడుకలు ప్రారంభమయ్యాయి. ఆ తరువాత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్ సంప్రదాయ బగ్గీలో వేదిక వద్దకు చేరుకున్నారు. దాదాపు 40ఏళ్ల తర్వాత గణతంత్ర వేడుకల్లో రాష్ట్రపతి మళ్లీ ఈ బగ్గీని వినియోగించారు. కర్తవ్యపథ్‌కు చేరుకున్న తర్వాత రాష్ట్రపతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి.. గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఆ తర్వాత శకటాల ప్రదర్శన ప్రారంభమైంది. ఆ తర్వాత పరేడ్, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ సారి జాతీయ మహిళా శక్తితోపాటు ప్రజాస్వామిక విలువలు ప్రతిబింబించేలా వేడుకలు నిర్వహించారు. 'ఆవాహన్'తో పరేడ్‌ను మొదలుపెట్టారు. ఇందులో 100 మంది మహిళలు భారతీయ సంగీతాన్ని వినిపించారు. అందులో సంప్రదాయ బ్యాండ్‌కు బదులుగా శంఖం, నాదస్వరం, నగారాతో ప్రదర్శన ఇచ్చారు.



## నాకు దక్కిన ఈ గౌరవం మీది.. పద్మవిభూషణ్‌పై చిరంజీవి

క్లాస్, మాస్, డ్యాన్స్, కామిక్ స్టైల్, స్టైలిష్ యాక్టింగ్‌తో కోట్లాదిమంది అభిమానులను సంపాదించుకుని టాలీవుడ్ మెగాస్టార్‌గా చెరగని ముద్రవేసుకున్నారు కొణిదెల చిరంజీవి. ఈ స్టార్ హీరోకు అరుదైన గౌరవం దక్కింది. చిరంజీవిని కేంద్ర ప్రభుత్వం దేశ రెండో అత్యున్నత పౌరపురస్కారం పద్మవిభూషణ్‌కు ఎంపిక చేసింది. ఈ సందర్భంగా చిరంజీవి తన సంతోషాన్ని సందేశం రూపంలో అందరితో షేర్ చేసుకున్నారు. పద్మవిభూషణ్ వచ్చిందని తెలిసిన క్షణం నుంచి ఏం మాట్లాడాలో, ఎలా స్పందించాలో తెలియని పరిస్థితి. మన దేశంలో రెండో అత్యున్నత పౌర పురస్కారం లభించినందుకు చాలా ఆనందంగా ఉంది. ఒక తల్లి కడుపున పుట్టకపోయినా నన్ను సొంతమనిషిగా, మీ అన్నయ్యగా, మీ బిడ్డగా భావించే కోట్లాదిమంది ప్రజల ఆశీస్సులు, నా సినీ కుటుంబం అండదండలు, నీడలా నాతో ప్రతీ నిమిషం నడిచే లక్షలాది మంది అభిమానుల ప్రేమ, ఆదరణ కారణంగానే ఈ రోజు నేను ఈ స్థితిలో ఉన్నా. నాకు దక్కిన ఈ గౌరవం మీది.. నన్ను ఈ ప్రతిష్టాత్మక పద్మవిభూషణ్ అవార్డుకు ఎంపిక చేసిన భారత ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్రమోదీగారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు.. అంటూ సుదీర్ఘ సందేశాన్ని పంచుకున్నారు. ఇప్పుడీ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. సినిమాలతో కోట్లాదిమంది అభిమానులకు వినోదాన్ని పంచుతూనే.. మరోవైపు సామాజిక సేవలో తన వంతు పాత్ర పోషిస్తున్న చిరంజీవికి కేంద్రప్రభుత్వం (అప్పటి) 2006లో పద్మభూషణ్ ప్రదానం చేసిన విషయం తెలిసిందే.

## చిరంజీవి, వెంకయ్య నాయుడుకు

# పద్మ విభూషణ్

గణతంత్ర దినోత్సవం వేళ కేంద్ర ప్రభుత్వం 'పద్మ' పురస్కారాలను ప్రకటించింది. వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన వారిని ఈ ప్రతిష్ఠాత్మక అవార్డులకు ఎంపిక చేసింది. ప్రముఖ సినీ నటుడు చిరంజీవి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడుతో పాటు ఐదుగురిని కేంద్రం పద్మవిభూషణ్‌తో గౌరవించింది. ఈ ఏడాది మొత్తం 132 మందికి 'పద్మ' పురస్కారాలు ప్రకటించగా.. ఐదుగురికి పద్మ విభూషణ్, 17 మందికి పద్మ భూషణ్, 110 మందిని పద్మశ్రీ అవార్డులు వరించాయి.



### పద్మవిభూషణులు వీరే..

వైజయంతి మాల బాలి (కళారంగం)- తమిళనాడు
కొణిదెల చిరంజీవి (కళారంగం)- ఆంధ్రప్రదేశ్
వెంకయ్యనాయుడు (ప్రజా వ్యవహారాలు)- ఆంధ్రప్రదేశ్
బిందేశ్వర్ పాఠక్ (సామాజికసేవ)- బిహార్
పద్మ సుబ్రమణ్యం (కళారంగం)- తమిళనాడు

### 'పద్మభూషణ్'లు వీరే..

ఎం.ఫాతిమా బీవి (ప్రజా వ్యవహారాలు) - కేరళ
హర్మస్‌జీ ఎన్ కామా (సాహిత్యం, విద్య, జర్నలిజం) -మహారాష్ట్ర
మిథున్ చక్రబర్తి (కళలు) - పశ్చిమ బెంగాల్
సీతారామ్ జిందాల్ (వాణిజ్యం, పరిశ్రమలు) - కర్ణాటక
యువాంగ్ లీయూ (వాణిజ్యం, పరిశ్రమలు) - తైవాన్
అశ్విన్ బాలచంద్ మెహతా (వైద్యం) - మహారాష్ట్ర
సత్యబ్రత ముఖర్జీ (మరణానంతరం) (ప్రజా వ్యవహారాలు) - పశ్చిమ బెంగాల్
రామ్ నాయక్ (ప్రజా వ్యవహారాలు) - మహారాష్ట్ర
తేజస్ మధుసూదన్ పటేల్ (వైద్యం) - గుజరాత్
ఓలంచేరి రాజగోపాల్ (ప్రజా వ్యవహారాలు) - కేరళ
దత్తాత్రేయ అంబాదాస్ మయాలు (కళలు) - మహారాష్ట్ర
తోగ్దాన్ రిన్‌పోచే(మరణానంతరం) (ఆధ్యాత్మికం)- లద్ధాఖ్
ప్యారేలాల్ శర్మ (కళలు) - మహారాష్ట్ర
చంద్రేశ్వర్ ప్రసాద్ ఠాకూర్ (వైద్యం) - బిహార్
ఉషా ఉతప్ (కళలు) పశ్చిమబెంగాల్
కెప్టెన్ విజయ్‌కాంత్ (మరణానంతరం) (కళలు) - తమిళనాడు
కుందన్ వ్యాస్ (సాహిత్యం, విద్య, జర్నలిజం) - మహారాష్ట్ర

### పద్మశ్రీ పురస్కారాలకు ఎంపికైన వారి జాబితా..

ఖలీల్ అహ్మద్ (కళలు) - ఉత్తర్ ప్రదేశ్
భద్రప్పన్ (కళలు) - తమిళనాడు
కలురన్ బమానియా (కళలు) - మధ్యప్రదేశ్
రిజ్వానా చౌధురీ బన్యా (కళలు)- బంగ్లాదేశ్
నసీమ్ బానో (కళలు) - ఉత్తర్‌ప్రదేశ్
రామ్‌లాల్ బరేత్ (కళలు)- ఛత్తీస్‌గఢ్
గీతారాయ్ బర్మన్ (కళలు)- పశ్చిమ బెంగాల్
పర్బతి బారుహ (సామాజిక సేవ) - అస్సాం
సర్బేశ్వర్ బాసుమతారీ (ఇతర - వ్యవసాయం) - అస్సాం
సోమదత్ భట్టు (కళలు) - హిమాచల్ ప్రదేశ్
తక్దీరా బేగమ్ (కళలు) - పశ్చిమ బెంగాల్
సత్యనారాయణ బెలేరి (ఇతర - వ్యవసాయం) - కేరళ
ద్రోణా భుయాన్ (కళలు)- అస్సాం
అశోక్ కుమార్ బిశ్వాస్ (కళలు)- బిహార్
రోహన్ బోపన్న (క్రీడలు) - కర్ణాటక
స్మృతి రేఖ చక్మా (కళలు)- త్రిపుర
నారాయణ్ చక్రబర్తి (సైన్స్ అండ్ ఇంజినీరింగ్) - పశ్చిమ బెంగాల్
వేలు ఆనందచారి (కళలు) - తెలంగాణ
రామ్‌చేత్ చౌదరీ (సైన్స్ అండ్ ఇంజినీరింగ్) - ఉత్తర్‌ప్రదేశ్
కె.చెల్లామ్మాళ్ (ఇతర - వ్యవసాయం) - అండమాన్ నికోబార్
జోత్స్న చిన్నప్ప (క్రీడలు) - తమిళనాడు
షార్లెట్ చోపిన్ (ఇతర - యోగా) - ఫ్రాన్స్
రఘువీర్ చౌదరీ (సాహిత్యం, విద్య) - గుజరాత్
జోయ్ డి క్రూజ్ (సాహిత్యం, విద్య) - తమిళనాడు
గులామ్ నబీ దర్ (కళలు)- జమ్ము కశ్మీర్
చిత్తరంజన్ దేబబర్మ (ఇతర-ఆధ్యాత్మికం) - త్రిపుర
ఉదయ్ విశ్వనాథ్ దేశపాండె (క్రీడలు) - మహారాష్ట్ర
ప్రేమ ధనరాజ్ (వైద్యం) - కర్ణాటక
రాధా కృష్ణ ధిమాన్ (వైద్యం) - ఉత్తర్‌ప్రదేశ్
మనోహర్ కృష్ణ డోలే (వైద్యం) - మహారాష్ట్ర
పియర్ సిల్వేయిన్ ఫిలియోజత్ (సాహిత్యం, విద్య) - ఫ్రాన్స్
మహబీర్ సింగ్ గుడ్డు (కళలు)- హరియాణా
అనుపమ హోస్కెరే (కళలు)- కర్ణాటక
యజ్దీ మానెక్‌షా ఇటలియా (వైద్యం) - గుజరాత్
రాజారామ్ జైన్ (సాహిత్యం, విద్య) - ఉత్తర్‌ప్రదేశ్
జానకీలాల్ (కళలు)- రాజస్థాన్
రతన్ కహార్ (కళలు)- పశ్చిమ బెంగాల్
యశ్వంత్ సింగ్ కతోచ్ (సాహిత్యం, విద్య) - ఉత్తరాఖండ్
జహీర్ ఐ కాజీ (సాహిత్యం & విద్య) - మహారాష్ట్ర
గౌరవ్ ఖన్నా (క్రీడలు) - ఉత్తరప్రదేశ్
సురేంద్ర కిశోర్ (లిటరేచర్ & విద్య & జర్నలిజం) - బిహార్
దాసరి కొండప్ప (కళలు) -తెలంగాణ
శ్రీధర్ మాకం కృష్ణమూర్తి - లిటరేచర్ & విద్య (కర్ణాటక)
యనుంగ్ జామో లెగో (వ్యవసాయం) - అరుణాచల్‌ప్రదేశ్
జోర్డాన్ లెప్చా (కళలు) - సిక్కిం
సత్యేంద్ర సింగ్‌లోహియా (క్రీడలు) - మధ్యప్రదేశ్
బినోద్ మహరానా (కళలు) - ఒడిశా
పూర్ణిమా మహతో (క్రీడలు) - జార్ఖండ్
ఉమా మహేశ్వరి (కళలు) - ఆంధ్రప్రదేశ్
డెఖు మాఝీ (సామాజిక రంగం)- పశ్చిమబెంగాల్
రామ్ కుమార్ మల్లిక్ (కళలు) - బిహార్
హేమచంద్ మాంఝీ (వైద్యం)- ఛత్తీస్‌గఢ్
చంద్రశస్త్రఖర్ మహదేవ్‌రావు (వైద్యం)- మహారాష్ట్ర
సురేంద్ర మోహన్ మిశ్రా (మరణానంతరం)( కళలు) - ఉత్తరప్రదేశ్
అలీ మహ్మద్ & ఘని మహమ్మద్ (కళలు) - రాజస్థాన్
కల్పనా మొరపరియా (వర్తకం& పారిశ్రామిక రంగం)- మహారాష్ట్ర
చామి ముర్ము (సామాజిక రంగం) - ఝార్ఖండ్
శశింద్రన్ ముత్తువేల్ (ప్రజా వ్యవహారాలు) - పపువా న్యూగినియా
జి.నచియార్ (వైద్యం)- తమిళనాడు
కిరణ్‌నాడార్ (కళలు) - ఢిల్లీ
పకరావూర్ చిత్రన్ నంబూద్రీపాద్ (మరణానంతరం)( సాహిత్యం & విద్య) - కేరళ
నారాయణ్ ఈపీ (కళలు) - కేరళ
సైలేశ్ నాయక్ (సైన్స్ అండ్ఇంజినీరింగ్) - ఢిల్లీ
హరీశ్ నాయక్ (మరణానంతరం) (సాహిత్యం& విద్య)- గుజరాత్
ఫ్రెడ్ నెగ్రిట్ ( సాహిత్యం& విద్య)- ఫ్రాన్స్
హరి ఓం (సైన్స్ అండ్ఇంజినీరింగ్)- హరియాణా
భగబత్ ప్రధాన్ (కళలు) - ఒడిశా
సనాతన్ రుద్ర పాల్ (కళలు) - పశ్చిమబెంగాల్
శంకర్‌బాబా పుండలిక్‌రావు పాపల్కర్ (సామాజిక రంగం)- మహారాష్ట్ర
రాధే శ్యామ్ పరీక్ (వైద్యం) ఉత్తర్ ప్రదేశ్
దయాల్ మవ్‌జీభాయ్ పర్మర్ (వైద్యం)- గుజరాత్
బినోద్ కుమార్ పసాయత్ (కళలు)- ఒడిశా
సిబ్లి పాషా (కళలు)- మేఘాలయ
శాంతిదేవి పాసవాన్, శివన్ పాసవాన్ (కళలు)- బిహార్
సంజయ్ అనంత్‌పాటిల్ (వ్యవసాయం)- గోవా
ముని నారాయణ ప్రసాద్ (సాహిత్యం, విద్య) - కేరళ
కేఎస్ రాజన్న (సామాజిక సేవ) - కర్ణాటక
చంద్రశేఖర్ చన్నపట్న రాజన్నాచర్ (వైద్యం) - కర్ణాటక
భాగవతిలాల్ రాజపురోహిత్ (సాహిత్యం, విద్య) - మధ్య ప్రదేశ్
రోమాలో రామ్ (కళలు) - జమ్ముకశ్మీర్
నవ్‌జీవన్ రస్తోగి (సాహిత్యం- విద్య) - ఉత్తర్‌ప్రదేశ్
నిర్మల్ రిషి (కళలు) - పంజాబ్
ప్రాణ్ సభర్వాల్ (కళలు) - పంజాబ్
గడ్డం సమ్మయ్య (కళలు)- తెలంగాణ
సంగ్తాన్‌కిమ (సామాజిక సేవ) - మిజోరం
మాచిహన్ సాసా (కళలు) - మణిపూర్



గాజా నరకప్రాయంగా మారింది..


## WHO చీఫ్ భావోద్వేగం!

ఇజ్రాయెల్- పాలస్తీనా వివాదానికి శాశ్వత పరిష్కారాన్ని వెతకాల్సిన అవసరం ఉందని ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనామ్ అన్నారు. గాజాలో ప్రస్తుత పరిస్థితులు నరకప్రాయంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీన్ని శాంతియుతంగా పరిష్కరించుకోవాలని డబ్ల్యూహెచ్ఓ పాలక మండలి సమావేశంలో గురువారం ఆయన అన్నారు. ఇథియోపియాకు చెందిన టెడ్రోస్ చిన్నతనంలో స్వయంగా యుద్ధ పరిణామాలను చవిచూశారు. 1998-2000 మధ్య ఎరిత్రియాతో సరిహద్దు యుద్ధ సమయంలో ఆయన పిల్లలూ బంకర్లలో తలదాచుకున్న సందర్భాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం గాజాలో నెలకొన్న పరిస్థితులను వివరిస్తూ ఒకింత భావోద్వేగానికి గురయ్యారు. "ఘర్షణలు, ద్వేషం, ఆవేదన, విధ్వంసం తప్ప.. యుద్ధం ఎలాంటి పరిష్కారం ఇవ్వదని నా సొంత అనుభవంతో చెబుతున్నా. అందుకే శాంతియుతంగా, రాజకీయంగా ఈ వివాదాన్ని పరిష్కరించుకుందాం. పరిస్థితి ఇలాగే కొనసాగితే గాజాలో ఆకలి, వ్యాధులతో మరింత మంది చనిపోతారు" అని టెడ్రోస్ అన్నారు. టెడ్రోస్ వ్యాఖ్యలు నాయకత్వ వైఫల్యానికి నిదర్శనమని ఐరాసలోని ఇజ్రాయెల్ రాయబారి మీరవ్ ఐలాన్ షహర్ దుయ్యబట్టారు. 2023 అక్టోబర్ 7న హమాస్ దాడి చేసినప్పటి నుంచి డబ్ల్యూహెచ్ఓ వైఖరి భిన్నంగా ఉందని విమర్శించారు. ఇజ్రాయెల్‌లో సామాన్యులపై దాడి, మహిళలపై అత్యాచారాలు, బందీలు, ఆస్పత్రులను మిలిటరీ కేంద్రాలుగా మార్చుకోవటం వంటి వాటిని అసలు ప్రస్తావించడం లేదని అన్నారు. హమాస్‌తో "కుమ్మక్కవ్వడం" వల్లే WHOకు ఇవేవీ కనిపించడం లేదని ఆరోపించారు.



## పాక్ వ్యాఖ్యలను తిప్పికొట్టిన భారత్

తమ దేశంలోకి చొరబడిన ఇండియా ఏజెంట్లు ఇద్దర్ని హత్య చేశారంటూ పాకిస్థాన్ చేసిన ఆరోపణలను భారత్ తిప్పికొట్టింది. "పాకిస్థాన్ చాలా కాలంగా ఉగ్రవాదం, వ్యవస్థీకృత నేరాలు, చట్టవిరుద్ధమైన అంతర్జాతీయ కార్యకలాపాలకు కేంద్రంగా ఉంది. దీనిపై ఎన్నో దేశాలు పాకిస్థాన్‌ను బహిరంగంగా హెచ్చరించాయి. విష సంస్కృతితోనే ఆ దేశం నాశమవుతుందని చెప్పినా బుద్ధి రాలేదు" అని విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ విమర్శించారు.




# టిల్లు 2 హాట్ లుక్..

టాలీవుడ్ యువ హీరో సిద్దు జొన్నలగడ్డ కాంపౌండ్ నుంచి వస్తున్న ప్రాజెక్ట్ టిల్లు 2. డీజే టిల్లు ఫేం మల్లిక్‌రామ్ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రంలో అనుపమ పరమేశ్వరన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. మేకర్స్ చాలా రోజు క్రితం సిద్దు జొన్నల గడ్డ, అనుపమ పరమేశ్వరన్ ట్యాక్సీలో రొమాంటిక్ మూడ్‌లో ఉన్న పోస్టర్ ఒకటి లాంచ్ చేయగా.. ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతోంది. తాజాగా మరో హాట్ లుక్ విడుదల చేశారు.నో క్యాప్షన్.. ఓన్లీ యాక్షన్.. 2024 మార్చి 29లో టిల్లు 2 మీ దగ్గరలోని థియేటర్లలో సందడి చేయనుంది.. అంటూ సిద్దు, అనుపమను ఎత్తుకున్న పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ లుక్ సినిమాపై అంచనాలు పెంచడమే కాకుండా క్యూరియాసిటీ పెంచేస్తుంది. టిల్లు 2 నుంచి ఇప్పటికే విడుదల చేసిన ఫన్ ట్రాక్ వీడియోతోపాటు టికెటే కొనకుండా పాటలకు మంచి స్పందన వస్తోంది. డీజే టిల్లుతో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన సిద్దు జొన్నల గడ్డ ఈ సారి టిల్లు 2లో టైటిల్‌కు తగ్గట్టుగా డబుల్ డోస్ ఎంటర్‌టైన్‌మెంట్ అందించబోతున్నట్టు తాజా లుక్‌తో మరోసారి క్లారిటీ ఇచ్చేస్తున్నారు మేకర్స్. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్‌తో అసోసియేట్ అవుతూ నిర్మిస్తోన్న ఈ మూవీకి రామ్ మిర్యాల సంగీతం అందిస్తున్నాడు. ఈ చిత్రంలో మురళీధర్ గౌడ్, ప్రణీత్ రెడ్డి ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

## Republic Special Photos







# కెప్టెన్ మిల్లర్ రివ్యూ




ఈ సినిమా కథంతా స్వాతంత్రానికి పూర్వం అంటే 1930లో సాగుతుంది. తమిళనాడులోని ఓ చిన్న గ్రామానికి చెందిన అగ్ని అలియాస్ అగ్నీశ్వర(ధనుష్) సొంత ఊరిలోనే కుల వివక్షకు గురవుతాడు.తక్కువ కులానికి చెందిన వారనే సాకుతో ఆ ఊరి వాళ్లని గుడిలోకి రానివ్వడు అక్కడి రాజు(జయప్రకాష్). ఆ కోపంతో అగ్ని బ్రిటీష్ సైన్యంలో చేరతాడు. అక్కడ ట్రైనింగ్ పూర్తయ్యాక అతనికి మిల్లర్ అనే పేరుపెట్టి విధుల్లోకి పంపుతారు. ఫస్ట్ డ్యూటీలోనే తన పై అధికారిని చంపేస్తాడు. అనంతరం తోటి సైనికుడు రఫీక్(సందీప్ కిషన్) సహాయంతో అక్కడ నుంచి పారిపోయి దొంగగా మారుతాడు.

రాజన్న(ఎలగో కుమారవేల్) ముఠాతో కలిసి దొంగతనాలు చేస్తూ..వచ్చిన డబ్బులో కొంచెం స్వాతంత్రం కోసం పోరాటం చేస్తున్న సంఘాలకు పంపుతుంటారు. ఓ సారి తన ఊరిలోని గుడిలో రహస్యంగా దాచిపెట్టిన విలువైన ఓ పెట్టెను బ్రిటీష్ ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుంది. వారి నుంచి ఆ పెట్టెను మిల్లర్ దొంగిలిస్తాడు. ఆ తర్వాత ఏం జరిగింది? ఆ పెట్టెను మిల్లర్ ఎందుకు దొంగిలించాల్సి వచ్చింది? అందులో ఏం ఉంది? తన ఊరి ప్రజలపై దండయాత్రకు వచ్చిన బ్రిటీష్ సైన్యాన్ని కెప్టెన్ మిల్లర్ ఎలా తిప్పి కొట్టాడు? ఈ కథలో భానుమతి(ప్రియాంక అరుల్ మోహన్), శివన్న(శివరాజ్‌కుమార్)ల పాత్ర ఏంటి? అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.

ఎలా ఉందంటే..

అంటరానితనం, కులవివక్షతో , నిమ్నవర్గాల అణచివేత నేపథ్యంలో తమిళ్‌తో పాటు తెలుగులోనూ చాలా సినిమాలు వచ్చాయి. కెప్టెన్ మిల్లర్ కథ కూడా అలాంటిదే. బ్రిటీష్ కాలంలో కుల వివక్ష ఎలా ఉండేది? తక్కువ కులం వారిని బ్రిటీష్ వారితో పాటు సంస్థాన రాజులు ఎలా చిన్న చూపు చూసేవారు? తమ అవసరాలకు ఎలా వాడుకునేవారు? అనేది ఈ చిత్రంలో చూపించాడు దర్శకుడు అరుణ్ మాథేశ్వరన్. అణగారిన వర్గానికి చెందిన ఓ యువకుడి జర్నీని ఐదు చాప్టర్లుగా విడగొట్టి చెబుతూ..అప్పటి పరిస్థితులు ఎలా ఉన్నాయో తెలియజేసే ప్రయత్నం చేశాడు.

దర్శకుడు ఎంచుకున్న పాయింట్ బాగున్నప్పటికీ.. తెరపై చూపించడంలో పూర్తిగా సఫలం కాలేదు. బీభత్సమైన వయొలెన్స్ కారణంగా కథలోని మెయిన్ పాయింట్‌కి ఆడియన్స్ కనెక్ట్ కాలేకపోయారు. హీరో ఎవరి కోసం పోరాడుతున్నాడో, ఎందుకు మారిపోయాడో అనేది క్లారిటీగా చూపించలేకపోయారు. సన్నివేశాల పరంగా చూస్తే సినిమా బాగుంది. కానీ ఓవరాల్‌గా చూస్తే మాత్రం గత సినిమాలన్నీ గుర్తొస్తాయి. ఈ కథలో సినిమాటిక్ లిబర్టీని కూడా ఎక్కువే తీసుకున్నాడు దర్శకుడు. కథ 1930లో సాగినప్పటికీ.. అత్యాధునిక ఆయుధాలు వాడడం, స్టైలిష్ బైక్స్, గాగూల్స్ వాడటం వాస్తవికతతో దూరంగా అనిపిస్తాయి.

'ఘోర హరుడు' కథతో సినిమా ప్రారంభం అవుతుంది. ఆ తర్వాత హీరో ఎంట్రీ.. అతని నేపథ్య సన్నివేశలను చూపించారు. హీరో బ్రిటీష్ సైన్యంలోకి చేరడానికి గల కారణం బలంగా ఉంటుంది. అయితే సైన్యం నుంచి బయటకు వచ్చిన తర్వాత కథ సాగదీసినట్లుగా అనిపిస్తుంది. సినిమాలోని ప్రధాన పాత్రలన్నీ ఫస్టాఫ్‌లోనే పరిచయం చేశారు. దీంతో ఆయా పాత్రల తీరు ఎలా ఉండబోతుందనేది ఆడియన్స్‌కి ముందే తెలిసిపోతుంది. అలాగే ఇన్ని పాత్రలను పరిచయం చేయడంతో కథ సాగదీతగా అనిపిస్తుంది. ఇంటర్వెల్‌కి ముందు వచ్చే యాక్షన్ సీన్ మాత్రం అదిరిపోతుంది. ఇంటర్వెల్ ట్విస్ట్ కూడా బాగుంటుంది. ఇక సెకండాఫ్‌లో వయొలెన్స్ మరింత ఎక్కువతుంది. బ్రిటీష్ సైన్యంతో పాటు స్థానిక రాజు చేసే కుట్రలు అంతగా ఆకట్టుకోలేవు. అయితే సైన్యంతో హీరో గ్యాంగ్ చేసే పోరాట ఘట్టాలు మాత్రం అదిరిపోతాయి. క్లైమాక్స్‌లో వచ్చే ట్విస్ట్ కూడా ఆకట్టుకుంటుంది.

సినిమాలోని సంభాషణలు కూడా ఆలోచింప చేస్తాయి. 'మనం వాళ్ల(బీటీష్) దగ్గర బానిసలమే.. వీళ్ల(స్థాయిక రాజు) దగ్గర బానిసలమే.. వీళ్ల కంటే తెల్లోళ్లే నయం. ఇక్కడ ఉంటే మనల్ని చెప్పులు కూడా వేసుకోనివ్వరు. అదే బ్రిటీష్ సైన్యంలో చేరితే బూట్లు ఇస్తారు. ఇక్కడ మనల్ని గుళ్లోకి రానివ్వరు. అక్కడ వాళ్లు పక్కన కూర్చోపెట్టుకుని మంచి భోజనం పెడతారు. దేన్ని స్వాతంత్రం అన్నాలి?' లాంటి డైలాగ్స్ అప్పట్లో అంటరానితనం ఏ స్థాయిలో ఉండేదో తెలియజేస్తాయి.

ఎవరెలా చేశారంటే..

ఈ సినిమాలో మొత్తం ధనుష్ వన్‌మ్యాన్ షో. అగ్నిగా, కెప్టెన్ మిల్లర్‌గా ధనుష్ అదరగొట్టేశాడు. అయితే ఇలాంటి పాత్రలు ధనుష్‌కి కొత్తేమి కాదు. గతంలో కూడా ఈ తరహా పాత్రల్లో నటించాడు. ఇక శివన్నగా శివరాజ్‌కుమార్ తన పాత్ర పరిధిమేర అద్భుతంగా నటించాడు. భానుమతిగా ప్రియాంక అరుల్ మోహన్ ఆకట్టుకుంది. టాలీవుడ్ యంగ్ హీరో సందీప్ కిషన్ పాత్ర నిడివి తక్కువే అయినా.. గుర్తిండిపోతుంది. నివేదితా సతీష్ డిఫరెంట్ పాత్రలో నటించింది. రాజుగా జయప్రకాశ్, రాజన్నగా ఎలగో కుమారవేల్‌తో పాటు మిగిలిన నటీనటులు తమ పాత్రల పరిధిమేర చక్కగా నటించారు.

టెక్నికల్ పరంగా ఈ సినిమా అద్భుతంగా ఉంది. సినిమాటోగ్రఫీ బాగుంది. 1930ల నాటి పరిస్థితులను కళ్లకు కట్టినట్లు చూపించాడు సినిమాటోగ్రాఫర్ సిద్ధార్థ్. జీవి ప్రకాశ్ బీజీఎం సినిమా స్థాయిని పెంచింది. యాక్షన్ సీన్స్ అదరిపోయాయి. నిర్మాణ విలువలు సినిమా స్థాయికి తగ్గట్లు ఉన్నతంగా ఉన్నాయి.



## ఐక్యంగానే పోరాడతాం: రాహుల్

దేశవ్యాప్తంగా విపక్షాల 'ఇండియా' కూటమి ఐక్యమత్యంగానే దేశవ్యాప్తంగా అన్యాయంపై పోరాటం కొనసాగిస్తుందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పునరుద్ఘాటించారు. పశ్చిమబెంగాల్‌లో ఒంటరిగానే బరిలో దిగుతామని తృణమూల్ కాంగ్రెస్ చీఫ్ మమతా బెనర్జీ ప్రకటించిన వేళ రాహుల్ కూటమి ఐక్యతపై మరోసారి స్పష్టతనివ్వడం గమనార్హం. అస్సాంలో గువాహటి నగరంలోకి భారత్ జోడో న్యాయ్ యాత్ర అడుగుపెట్టకుండా పోలీసులు అడ్డుకోవడం, కాంగ్రెస్ కార్యకర్తలు, పోలీసుల ఘర్షణల నడుమ అస్సాంలో ఉద్రిక్తంగా కొనసాగిన యాత్ర గురువారం పశ్చిమబెంగాల్‌లోకి అడుగుపెట్టింది. బక్షీర్‌హాట్ గుండా రాష్ట్రంలోని కూచ్ బెహార్ జిల్లాలో రాహుల్ యాత్రను మొదలుపెట్టి అక్కడ మద్దతు దారులు, కార్యకర్తలనుద్దేశించి ప్రసంగించారు. "దేశంలో అన్యాయం రాజ్యమేలు తున్నందుకే యాత్రకు న్యాయ్ అనే పదం జతచేశాం" అని అన్నారు. మరోవైపు బెంగాల్‌లో యాత్రలో సీపీఎం, వామపక్ష పార్టీలు పాలు పంచుకునే అవకాశం ఉంది.



## భారత విద్యార్థులకు మెక్రాన్ రిపబ్లిక్ డే గిఫ్ట్!

భారత గణతంత్ర వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయేల్ మెక్రాన్ శుక్రవారం కీలక ప్రకటన చేశారు. మరింత ఎక్కువ మంది భారత విద్యార్థులు ఫ్రాన్స్‌లో చదువుకునే దిశగా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. 2030 నాటికి దాదాపు 30 వేల మంది విద్యార్థులను ఆహ్వానించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. భారత విద్యార్థులకు ఫ్రాన్స్ ఏవిధంగా తోడ్పాటునందించనుందో మెక్రాన్ వివరించారు. ఫ్రెంచ్ మాట్లాడలేని విద్యార్థుల కోసం విశ్వవిద్యాలయాల్లో ప్రత్యేకంగా 'అంతర్జాతీయ తరగతుల'ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. వివిధ సంస్థల భాగస్వామ్యంతో ఒక నెట్‌వర్క్‌ను సృష్టిస్తామని వివరించారు. ఫ్రాన్స్‌లో చదివిన పూర్వ విద్యార్థులకు వీసా సదుపాయం కల్పిస్తామని వెల్లడించారు. భారత్‌లో రెండు రోజుల పర్యటన నిమిత్తం మెక్రాన్ ప్రత్యేక విమానంలో గురువారం జైపుర్ నగరానికి చేరుకున్నారు. శుక్రవారం దిల్లీలో నిర్వహించే గణతంత్ర వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొంటారు. గురువారం జైపుర్ శివారులోని ఆమెర్ కోటను మెక్రాన్ సందర్శించారు. ప్రధాని మోదీ ఆయనకు హస్తకళల దుకాణంలో అయోధ్య రామమందిర నమూనాను కొనుగోలు చేసి బహూకరించారు.



## చాక్లెట్లు ఆశచూపి ఐదేండ్ల చిన్నారిపై 17 ఏండ్ల బాలుడు లైంగికదాడి

చిన్నారిపై లైంగికదాడి జరిగిన ఘటన వనపర్తి జిల్లాలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సీఐ కేఎస్ రత్నం, ఎస్సై నరేందర్ కథనం మేరకు.. ఈనెల 22న ఆత్మకూరు మండలంలో ఐదేండ్ల చిన్నారికి చాక్లెట్లు ఇస్తానని చెప్పి అదే వాడకు చెందిన 17 ఏండ్ల బాలుడు ఇంటికి తీసుకెళ్లి లైంగికదాడికి పాల్పడ్డాడు.రెండ్రోజుల తర్వాత జరిగిన విషయాన్ని ఆ చిన్నారి తల్లిదండ్రులకు చెప్పడంతో వారు బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. డీఎస్పీ ఆనందరెడ్డి నేతృత్వంలో విచారణ చేపట్టారు. పోలీసుల సంరక్షణలో చిన్నారికి వైద్యపరీక్షలు నిర్వహించి గురువారం పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి నిందితుడిని జువైనల్ హోమ్‌కు తరలించారు.



## కూలిన రష్యా విమానం.. బ్లాక్ బాక్స్ స్వాధీనం!

ఉక్రెయిన్ సరిహద్దులో 74 మందితో రష్యా రవాణా విమానం కుప్పకూలిన విషయం తెలిసిందే. అయితే ఆ ప్రాంతంలో దర్యాప్తు బృందానికి బ్లాక్ బాక్స్ లభించింది. దీంతో ఈ ప్రమాదం ఎలా జరిగిందనే దానిపై కీలక సమాచారం తెలిసే అవకాశం ఉంది. మరోవైపు.. ఈ ఘటన నేపథ్యంలో రష్యా విదేశాంగ శాఖ మంత్రి సెర్గై లవ్రోవ్ ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి అత్యవసర సమావేశానికి పిలుపునిచ్చారు.

### ఉప్పల్‌లో ఊచకోత.. కట్‌చేస్తే.. హిట్‌మ్యాన్, సెహ్వాగ్‌ల రికార్డులను

# బ్రేక్ చేసిన యశస్వి జైస్వాల్

హైదరాబాద్‌లో జరుగుతోన్న మొదటి టెస్ట్ మ్యాచ్‌లో యశస్వి జైస్వాల్ తన పేరు మీద పెద్ద రికార్డు సృష్టించాడు. ఈ విషయంలో అతను భారతదేశపు దిగ్గజ ఓపెనర్‌ని కూడా వదిలి పెట్టాడు. ఇంగ్లండ్‌తో జరుగుతున్న హైదరాబాద్ టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో యశస్వి జైస్వాల్ తుఫాన్ బ్యాటింగ్ చేసి 74 బంతుల్లో 80 పరుగులు చేశాడు. ఈ సమయంలో యశస్వి జైస్వాల్ 10 ఫోర్లు, 3 సిక్సర్లు బాదాడు. తన తుఫాను బ్యాటింగ్ కారణంగా, యశస్వి జైస్వాల్ వీరేంద్ర సెహ్వాగ్, రోహిత్ శర్మల రికార్డులను కూడా బ్రేక్ చేశాడు.

సెహ్వాగ్, రోహిత్‌ల రికార్డును బద్దలు కొట్టిన యశస్వి బద్దలు..

ఇంగ్లండ్‌తో భారత్ తొలి ఇన్నింగ్స్‌కు ఓపెనర్‌గా వచ్చిన యశస్వి జైస్వాల్ ఇంగ్లిష్ బౌలర్లను చిత్తు చేసి తొలి 4 ఓవర్లలో 27 పరుగులు చేసింది. ఇలా చేయడం ద్వారా భారత్ తరపున టెస్టు ఇన్నింగ్స్‌లో తొలి నాలుగు ఓవర్లలో అత్యధిక పరుగులు చేసిన రికార్డును యశస్వి జైస్వాల్ తన పేరిట లిఖించుకున్నాడు. యశస్వి జైస్వాల్ కంటే ముందు, వీరేంద్ర సెహ్వాగ్, రోహిత్ శర్మ ఒక టెస్ట్ ఇన్నింగ్స్‌లో మొదటి నాలుగు ఓవర్లలో తలో 25 పరుగులు చేశారు. 2010లో శ్రీలంకపై సెహ్వాగ్ ఈ ఘనత సాధించగా, 2023లో వెస్టిండీస్‌పై రోహిత్ ఈ ఘనత సాధించాడు.

'బ్యాజ్ బాల్' గాలి తీసిన భారత స్పిన్ త్రయం..

భారత స్పిన్ త్రయం ఇంగ్లండ్ 'బ్యాజ్ బాల్' వ్యూహ్యాన్ని అసమర్థంగా నిరూపించారు. మొదటి టెస్ట్ తొలి రోజున మొదటి ఇన్నింగ్స్‌లో 246 పరుగులకు ఇంగ్లండ్ జట్టును ఆలౌట్ చేశారు. భారత స్పిన్ త్రయాన్ని ఇంగ్లండ్ బ్యాట్స్ మెన్ ఎదుర్కోలేక పోయారు. ఉప్పల్ పిచ్‌పై రవిచంద్రన్ అశ్విన్ 68 పరుగులిచ్చి 3 వికెట్లు తీయగా, రవీంద్ర జడేజా 88 పరుగులిచ్చి 3 వికెట్లు, అక్షర్ పటేల్, జస్ప్రీత్ బుమ్రా తలో 2 వికెట్లు తీశారు. తొలి బంతి నుంచే దూకుడుగా ఆడిన ఇంగ్లండ్ 'బేస్ బాల్' వ్యూహం ఎక్కడా కనిపించలేదు. దాని ఆధారంగానే ఇటీవలి కాలంలో అఖండ విజయాన్ని సాధించిన ఇంగ్లండ్ జట్టుకు హైదరాబాద్‌లో భారీ షాక్ తగిలింది.



అశ్విన్-జడేజా విధ్వంసం..

భారత కెప్టెన్ రోహిత్ శర్మ మొత్తం ముగ్గురు స్పిన్నర్ల నుంచి 64.3 ఓవర్లలో 52 బౌలింగ్ చేయించాడు. స్పిన్నర్లు కూడా కెప్టెన్ నమ్మకానికి అనుగుణంగా వికెట్లు పడగొట్టారు. ఇంగ్లండ్ ఓపెనర్లు బెన్ డకెట్, జాక్ క్రాలే తొలి ఎనిమిది ఓవర్లలో 41 పరుగులు చేశారు. 12వ ఓవర్లో డకెట్‌ను ఎల్‌బీడబ్ల్యూ అవుట్ చేయడం ద్వారా అశ్విన్ భారత్‌కు తొలి విజయాన్ని అందించాడు. డకెట్ 39 బంతుల్లో ఏడు ఫోర్ల సాయంతో 35 పరుగులు చేశాడు. దీంతో తొలి వికెట్‌కు 55 పరుగుల భాగస్వామ్యానికి కూడా బ్రేక్ పడింది. ఇది అశ్విన్‌కి 11వ బంతి. దీంతో జడేజా 14వ ఓవర్‌లో ఫస్ట్ స్లిప్‌లో కెప్టెన్ రోహిత్ శర్మ చేతిలో ఓలీ పోప్‌కి క్యాచ్ ఇచ్చాడు.

రూట్‌ను బలిపశువుగా మార్చిన జడేజా..

తర్వాతి ఓవర్‌లో అశ్విన్ క్రాలీని తన 492వ టెస్టు బాధితుడిగా చేశాడు. క్రాలీ తన ఫుల్ లెంగ్త్ బంతికి మహ్మద్ సిరాజ్‌కి క్యాచ్ ఇచ్చాడు. 60 పరుగుల వద్ద మూడు వికెట్లు పడిపోయిన తర్వాత రూట్, బెయిర్‌స్టో ఇన్నింగ్స్‌ను చేజిక్కించుకున్నారు. వీరి మధ్య 61 పరుగుల భాగస్వామ్యాన్ని బ్రేక్ చేసిన అక్షర్ బెయిర్‌స్టోను పెవిలియన్‌కు పంపాడు. స్పిన్‌ను అద్భుతంగా ఆడిన రూట్ కూడా అత్యంత దారుణంగా వికెట్ కోల్పోయాడు. జడేజా వేసిన ఫుల్ లెంగ్త్ బంతిని బ్యాడ్ షాట్ ఆడిన మాజీ కెప్టెన్, షార్ట్ ఫైన్ లెగ్ వద్ద జస్ప్రీత్ బుమ్రా చేతికి చిక్కాడు. 24 బంతుల్లో నాలుగు పరుగులు చేసిన తర్వాత బెన్ ఫాక్స్ అక్షర్‌కి రెండవ బాధితుడు అయ్యాడు. అతని క్యాచ్ వికెట్ వెనుక కేఎస్ భరత్ క్యాచ్ పట్టాడు. టామ్ హార్ట్లీ (23) జడేజా బౌలింగ్‌లో, మార్క్ వుడ్ (11) అశ్విన్ బౌలింగ్‌లో బౌల్డ్ కాగా, రెహాన్ అహ్మద్ (13) బుమ్రా వేసిన బంతికి కోన భరత్‌కి క్యాచ్ ఇచ్చాడు.